వైభవంగా సువర్ణ పుష్పార్చన

స్వామివారి తిరుకల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, జూన్26: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధానాలయంలో బుధవారం సువర్ణపుష్పార్చన నిర్వహించారు. అర్జిత పూజల్లో భాగంగా ప్రధానాలయ ముఖ మండపంలో సువర్ణ మూర్తులకు ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా భక్తులు సువర్ణ పుష్పార్చన పూజలు నిర్వహించారు. బంగారు పుష్పాలతో దేవేరులను అర్చించారు. శ్రీమన్యుసూక్త పారాయణం చేశారు. తెల్లవారు జామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వెంచేపు చేసి కల్యాణతంతును చేపట్టారు. సాయంత్రం స్వామివారికి దర్బార్ సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. స్వామివారిని 9 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.19,74,929 ఆదాయం సమకూరినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహ మూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

చేనేత సంఘంలోని వాటాధనం ఇవ్వాలని వినతి

చేనేత హస్తకళ ముఖ్యకార్యదర్శికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

చౌటుప్పల్, జూన్ 26 : చేనేత వృత్తిని నమ్ముకున్న కార్మికులకు చేనేత సహకార సంఘంలో వాటాధనం ఇవ్వాలని కోరుతూ చేనేత, అనుబంధ కార్మిక సంఘం నాయకులు బుధవారం చేనేత, హస్తకళ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్‌ను హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వం చేనేత పని చేస్తున్న వారిని గుర్తించి జియోట్యాగ్‌నంబర్ కూడా వేశారని, నేతన్న యాప్ ఆన్‌లైన్ చేసి లొకేషన్ ద్వారా మగ్గాన్ని గుర్తించి నమోదు చేశారని వారు పేర్కొన్నారు. అయినా నిజమైన కార్మికుడికి వాటా ధనం దక్కడం లేదని తెలిపారు. త్రిఫ్ట్ స్కీం, ఆర్‌పీ–2 నగదు బ్యాంక్‌లో జమకాలేదని, మిత్ర, నేతన్నబీమా పథకాలు కూడా కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కర్నాటి జనార్దన్, ఉపాధ్యక్షుడు సుంకి రవికుమార్, నాయకులు రాపోలు సత్యనారాయణ, గంజి శ్రీనివాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

చౌటుప్పల్, జూన్ 26 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జరిగిన ఐద్వా జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. వ్యవసాయ కార్మికులకు ప్రతి సంవత్సరం రూ.12వేలు ఇవ్వాలని, కొత్త రేషన్ కార్డులు, ఆసరా, వితంతువు పింఛన్లు అర్హులైన వారికి మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో అవ్వారు రామేశ్వరి, బట్టుపల్లి అనూరాధ, దోనూరి నిర్మల, నాగమణి, బత్తుల జయమ్మ, అండాలు, లక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డులు

బోర్డు ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ అధికారులు

మోత్కూరు, జూన్ 26: మోత్కూరు శివారులో బిక్కేరు వాగు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలో బుధవారం రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. బిక్కేరు వాగు వెంట ఉన్న నద్దినాల భూమి ప్రభుత్వ రికార్డుల్లో నమోదు కాలేదు. దాంతో ఆ భూమిని గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించి పట్టా చేసుకున్నారు. దీనిని స్థానిక దళితులు అడ్డుకొని భూ పోరాటం చేశారు. దాంతో గతంలోనే సదరు భూమిని ప్రభుత్వం ఆక్రమించుకొని బోర్డులు ఏర్పాటు చేసుకుంది. వాటిని తొలగించిన ఆక్రమణదారులు తిరిగి భూములను కబ్జా చేయగా.. దళితులు విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు తాసీల్దార్ రాంప్రసాద్, ఆర్ఐ సుమన్ భూమిని పరిశీలించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

మాజీ సర్పంచ్ కట్ట కృష్ణ సేవలు మరువలేనివి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు హరిశంకర్‌గౌడ్

కృష్ణ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బొమ్మలరామారం, జూన్ 26 : బొమ్మలరామారం గ్రామ సర్పంచ్‌గా, సింగిల్‌విండో చైర్మెన్‌గా దివంగత కట్ట కృష్ణ చేసిన సేవలు మరువలేనివని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన కట్ట కృష్ణ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డితో కలిసి కృష్ణ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొలగాని వెంకటేశ్‌గౌడ్, నాయకులు మేడబోయిన గణేశ్, రామకృష్ణ, కట్ట శ్రీకాంత్‌గౌడ్, బైరగోని రమేశ్, మల్లేశ్, గురువారెడ్డి, పెంటారెడ్డి, రాజునాయక్ పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు పనికల్పించాలి

- చేనేత కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి రాములు

సమావేశంలో మాట్లాడుతున్న రాములు

ఆత్మకూరు(ఎం), జూన్26 :చేనేత కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జల్లి రాములు కోరారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం గతంలో చేనేత సహకార సంఘాలకు మంజూరు చేసిన రుణాలను రద్దుచేసి కొత్త రుణాలను మంజూరు చేయాలన్నారు. ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న కార్మికులకు అండగా నిలువాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన చేనేతమిత్ర పథకాన్ని కొనసాగించాలని కోరారు. సొసైటీలలో నిల్వ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేయాలన్నారు. జియో ట్యాగ్ చేసిన ప్రతి చేనేత కార్మికుడి కుటుంబానికి త్రిఫ్టు పథకాన్ని కొనసాగించాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా నాయకులు సుల్తాన్ పురుశోత్తం, మహేశ్వరం మురళి, గరిదాస్ లింగయ్య, శ్రీరాములు, నర్సింహ, కృష్ణమూర్తి, సత్యనారాయణ, దేవదాసు, రమేశ్, శ్రీను పాల్గొన్నారు.

ఇక్కత్ డూప్లికేట్‌ను అరికట్టేందుకు చర్యలు

- రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వెంకటేశం

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వెంకటేశం

భూదాన్ పోచంపల్లి, జూన్ 26 : ఇక్కత్ వస్త్రాల డూప్లికేట్‌ను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ వెంకటేశం అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని టై అండ్ డై అసోసియేషన్ భవనంలో వ్యాపారులు, చేనేత కార్మికులు, కళాకారులు, దుకాణదారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీ ఐ యాక్ట్‌ను పటిష్టంగా అమలు చేస్తామన్నారు. నకిలీ చేనేత ఉత్పత్తులను అరికట్టేందుకు అధికారులతో పాటు వ్యాపారులు, కళాకారులు సమిష్టిగా ప్రయత్నం చేయాలని సూచించారు. వినియోగదారుల అభిరుచి మేరకు చేనేతలో కొత్త రకాలను తయారు చేయాలని సూచించారు. టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవ కుమార్ మాట్లాడుతూ పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలను గుజరాత్, రాజస్థాన్, తమిళనాడులో ప్రింట్ చేసి తక్కువ ధరకు విక్రయిస్తుండడంతో చేనేత కార్మికుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. పేటెంట్ హక్కు కలిగిన పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలను ప్రింట్ చేసే వ్యాపారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా హ్యాండ్లూమ్ ఏడీ విద్యాసాగర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ జయరావు, టై అండ్ డై అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కర్నాటి బాలరాజు, ఉపాధ్యక్షుడు ఈ పూరి ముత్యాలు, ప్రధాన కార్యదర్శి ముస్కూరి నరసింహ, కోశాధికారి మంగళపల్లి రమేశ్, సహాయ కార్యదర్శులు వనం దశరథ, సీత సుధాకర్, నాయకులు సీత భవాని, సీత కృష్ణ, కందగట్ల శంకరయ్య, నామాల శ్రీనివాస్, రచ్చ భాస్కర్, వేముల నరేశ్, గంజి యుగంధర్, రవీందర్ పాల్గొన్నారు .

పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి
- జడ్పీ చైర్మన్‌తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, జూన్ 26 : పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ భవనంలో కల్యాణలక్ష్మి పథకం కింద 26 మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జడ్పీ నిధులు రూ.10.50 లక్షలతో నిర్మించిన గదులను ప్రారంభించారు. రూ. 20 లక్షలతో నిర్మించనున్న జూలూరు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనానికి శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో పెద్దగూడెం గ్రామంలో నిర్మించిన నీటి ట్యాంకును జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలూరు నుంచి పిలాయిపల్లి, దేశ్ముఖి వరకు రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, డీఎంహెచ్‌ఓ డాక్టర్ పాపారావు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ యశోద, మండల వైద్యాధికారి శ్రీవాణి, తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ రాపర్తి భాస్కర్, కౌన్సిలర్లు భోగ భాను మతీవిష్ణు, మోటి రజితారాజు, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, కళ్లెం రాఘవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వలిగొండలో..

వలిగొండ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో రూ.1.50 కోట్లతో నిర్మించిన భవనాన్ని, పొద్దటూరు గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఉపకేంద్రం భవనాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేశ్‌రాజ్, జడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి, వైస్ ఎంపీపీ ఉమా బాలనర్సింహ, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, వైద్యాధికారులు డాక్టర్ సుమన్ కల్యాణ్, యశోద, జ్యోతి, ఏపీఎం జాని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీకి జడ్పీచైర్మన్‌కు అందని ఆహ్వానం

భూదాన్‌పోచంపల్లి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డిని అధికారులు ఆహ్వానించలేదు. దాంతో ఆయన ఎంపీపీ కార్యాలయంలో వేచి ఉన్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కార్యక్రమం పైఅంతస్తులో ఉంటే మీరు ఇక్కడ కూర్చున్నారేంటీ అంటూ జడ్పీచైర్మన్‌ను ప్రశ్నించారు. అయితే సదరు కార్యక్రమానికి తనను ఆహ్వానించలేదని జడ్పీ చైర్మన్ సమాధానం ఇచ్చారు. దీనిపై అధికారులను అడగాల్సిన ఎమ్మెల్యే ''మీరు ఇక్కడే ఉండండి.. నేను మీటింగ్‌కు వెళ్లి వస్తా'' అంటూ వెళ్లిపోయారు. తనకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డిని జడ్పీ చైర్మన్ ప్రశ్నించగా.. కారణం చెప్పకుండా సారీ సార్ అంటూ వెళ్లి పోయారు.

నేడు చౌటుప్పల్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

చౌటుప్పల్, జూన్ 26 : చౌటుప్పల్ సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనులు చేపడుతున్నందున చౌటుప్పల్ టౌన్, తాళ్లసింగారం, అంకిరెడ్డిగూడెం గ్రామాల్లో చిన్నకొండూర్, జిబ్లక్‌పల్లి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు ఉదయం గురువారం 11నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రాజుల సతీశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఇంటర్ విద్యార్థి అదృశ్యం

బొమ్మలరామారం, జూన్ 26 : మండలంలోని ఖాజీపేట గ్రామ శివారులో గల మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న గుమస్తా సాయిచరణ్(17) కనిపించడం లేదని పీఈటీ ముక్కాముల శ్రీశైలం బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మెదక్ జిల్లాలోని నాయకల్ మండలం చీకుర్తి గ్రామానికి చెందిన సాయిచరణ్ ఎవరికీ చెప్పకుండా పాఠశాల నుంచి బయటికి వెళ్లాడు. పీఈటీతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థి కోసం వెతికినా ప్రయోజనం లేకుండా పోయింది. దాంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీఈటీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాఘవేంద్రగౌడ్ తెలిపారు.

నేడు మోత్కూరు పీఏసీఎస్ పాలకవర్గ సమావేశం

మోత్కూరు, జూన్ 26: మోత్కూరులోని నాగార్జున రైతు సేవా సహకార సంఘం కార్యవర్గ సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరుగనున్న సమావేశానికి డైరెక్టర్లు, రైతులు హాజరు కావాలని కోరారు.

నెరవేరనున్న గర్కగడ్డ తండా ప్రజల కల

- రూ.50 లక్షలతో కల్వర్టు పనులు ప్రారంభం
- గత ప్రభుత్వ హయాంలోనే నిధులు మంజూరు

బ్రిడ్జి పనులు ప్రారంభిస్తున్న కాంట్రాక్టర్

సంస్థాన్ నారాయణపురం, జూన్26: మండలంలోని గర్కగడ్డ తండా ప్రజల కల నెరవేరనున్నది. పొర్లగడ్డ వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. వర్షా కాలంలో పొర్లగడ్డ తండా వాగు ఉధృతంగా ప్రవహించడం, వాగుపై బ్రిడ్జి లేక పోవడంతో దానిని దాటేందుకు తండా ప్రజలు నానా పాట్లు పడుతున్నారు. వాగు పొంగిన ప్రతి సారి కొన్ని రోజుల పాటు గర్కగడ్డతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు సంబంధాలు తెగిపోవడంతో బాలింతలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. వాగుపై కల్వర్టు నిర్మించాలని తండా ప్రజలు కోరడంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.30 లక్షలు మంజూరు చేసింది. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహించి పనులు ప్రారంభించలేదు. ఈ విషయమై గతంలో నమస్తే తెలంగాణ దిన పత్రికలో 'కాంట్రాక్టర్ నిర్లక్ష్యం గిరిజనులకు శాపం' అనే కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించి అప్పటి మంత్రి సత్యవతి రాథోడ్ రూ.50 లక్షలు మంజూరు చేశారు. వరుస ఎన్నికలు రావడంతో ఎన్నికల కోడ్ కారణంగా పనులు ప్రారంభం కాలేదు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగియడంతో కాంట్రాక్టర్ బుధవారం బ్రిడ్జి పనులు ప్రారంభించారు. దాంతో తమ 50 ఏండ్ల కల నెరవేర్చిన నమస్తే తెలంగాణ దిన పత్రికకు, నిధులు మంజూరు చేసిన అప్పటి మంత్రి సత్యవతి రాథోడ్‌కు గర్కగడ్డ తండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు పూర్వ విద్యార్థుల విరాళం

విరాళం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

మోత్కూరు, జూన్ 26: మోత్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు పూర్వ విద్యార్థులు రూ.50 వేల విరాళం అందించారు. 1988–89 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు బుధవారం ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డికి విరాళం అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకటేశ్వర్లు, బండ నర్సిరెడ్డి, పులిపాటి రమేశ్, ఎడ్ల శ్రీను, బయ్యని రాజు, చేతరాశి అంజయ్య, కొయ్యలకారి నరేందర్, అక్కెనపల్లి రాంబాబు, సోమ నరేందర్, అంబోజి రామ్మూర్తి, బిరుదు శ్రీను, పోచం సోమయ్య పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల సంఘాల ఎన్నిక


యాదగిరిగుట్ట : మైలారిగూడెం గ్రామ పాల సంఘం చైర్మన్, డైరెక్టర్లను సన్మానిస్తున్న పాడి రైతులు

యాదగిరిగుట్ట, జూన్ 26 : మైలారిగూడెం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్‌గా మాజీ ఉప సర్పంచ్ మారెడ్డి కొండల్‌రెడ్డి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం గ్రామంలో జరిగిన సంఘం కార్యవర్గ సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా పసుల లావణ్య, గౌడ మల్లేశ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్, డైరెక్టర్లను పాడి రైతులు శాలువాతో సన్మానించారు. చైర్మన్‌గా ఎన్నికైన మారెడ్డి కొండల్‌రెడ్డిని ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత, ఎన్‌డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య అభినందించారు.

రాజాపేట చైర్మన్‌గా భాస్కర్‌గౌడ్

భాస్కర్‌గౌడ్

రాజాపేట, జూన్ 26 : రాజాపేట పాల సొసైటీ చైర్మన్‌గా బీఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా అమ్మపురం పద్మ, చెలమలపల్లి నాగరాజు, మేక మల్లేశ్, రమేశ్, సిద్దులు, మల్లయ్య, యాదగిరి, విజయలక్ష్మి, నర్సింగరావు ఎన్నికయ్యారు. భాస్కర్‌గౌడ్‌ను నాయకులు సట్టు తిరుమలేశ్, నెమిలె కేదారి, ఆడెపు శ్రీశైలం, చెల్మిడ వెంకటేశ్, పాండవుల భిక్షపతి, ఎర్రగోకుల రాజు, మోత్కుపల్లి బాలకృష్ణ అభినందించారు.

తుక్కాపురం చైర్మన్‌గా వెంకటయ్య

వెంకటయ్య

ఆత్మకూరు(ఎం) : మండలంలోని తుక్కాపురం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్‌గా నోముల వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా వెంకటేశ్, శ్రీను, సత్తయ్య, వెంకటేశ్వర్, అశోక్, శ్రీశైలం, రమేశ్, సిద్దయ్య, యాదగిరి ఎన్నికయ్యారు.

అడ్డగూడూరు చైర్మన్‌గా నర్సిరెడ్డి

అడ్డగూడూరు : పాలసంఘం చైర్మన్‌గా బైరెడ్డి నర్సిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని శ్రీరామ పాల ఉత్పత్తి పరస్పర సహకార సంఘం కమిటీని మాజీ అధ్యక్షులు గడ్డం లక్ష్మీపతి, రాంరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఏక గ్రీవంగా ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సోమిరెడ్డి నర్సిరెడ్డి, సుతారపు పున్నం, సోమిరెడ్డి పురుశోత్తంరెడ్డి, గూడెపు అబ్బయ్య, కొప్పుల నర్సయ్య, అవిలయ్య, దేవగిరి పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతానికి కృషి

- ఎమ్మెల్యే మందుల సామేల్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు, జూన్ 26: సహకార సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన రైతు సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల కష్టాలు తనకు తెలుసన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయనున్నదని తెలిపారు. మానాయికుంట నుంచి జానకిపురం వరకు డబుల్‌రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో పేదలకు 3 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, డైరెక్టర్లు, సీఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- కలెక్టరేట్ ఎదుట ధర్నా

అధికారికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

భువనగిరి కలెక్టరేట్, జూన్ 26 : గ్రామపంచాయతీ కార్మికులకు అందాల్సిన పెండింగ్ వేతనాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతిరెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందికి బకాయి ఉన్న వేతనాలు చెల్లించాలని, కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, వేతనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఎం. మధు, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వర్, మండల అధ్యక్షుడు బందెల భిక్షం, నాయకులు మంద యాదగిరి, రమేశ్, బాలమల్లయ్య, పరమేశ్, ఎల్లమయ్య, యాదగిరి, స్వామి, నరసింహ, కార్మికులు పాల్గొన్నారు.

వర్షాలు కురువాలని జలాభిషేకం

శివలింగానికి జలాభిషేకం చేస్తున్న గ్రామస్తులు

చౌటుప్పల్, జూన్ 26 : వర్షాలు సమృద్ధిగా కురువాలని, పంటలు బాగా పండాలని కోరుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో బుధవారం కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో శివలింగానికి గ్రామస్తులు జలాభిషేకం నిర్వహించారు. మహిళలు 108 బిందెలతో ఆలయం వద్దకు తరలివెళ్లి బొడ్రాయి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజులాశ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాశం కృష్ణ, ఊదరి వెంకటేశ్ మహాజన్, రాచకొండ శంకరాచారి, గోపనబోయిన యాదయ్య, దామ్మాటి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహన ర్యాలీ

భువనగిరికలెక్టరేట్ : మానవహారం ఏర్పాటు చేసిన విద్యార్థులు

భువనగిరి కలెక్టరేట్, జూన్ 26 : మున్సిపాలిటీ పరిధిలోని రాయగి